క్లుప్తంగా

నెట్‌బాల్ పోటీల్లో సత్తాచాటిన ఎస్ఆర్ఆర్ కాలేజీ జట్టు



మధురానగర్(విజయవాడసెంట్రల్): కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల నెట్ బాల్ ఉమెన్ టోర్నమెంట్‌లో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచింది. అత్యుత్తమ ప్రదర్శన చేసిన ముగ్గురు క్రీడాకారులు ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుల అభినందన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి, వ్యాయామ అధ్యాపకులు మండవ కోటేశ్వరరావు, డి.యుగంధర్ క్రీడాకారులను సత్కరించారు. ఆలిండియా పోటీల్లో సత్తాచాటి కళాశాల పేరు ప్రఖ్యాతులు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కవితల పోటీలకు ఆహ్వానం

విజయవాడ కల్చరల్: తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కవితల పోటీ నిర్వహిస్తున్నామని జాతీయ కవితా వేదిక నిర్వాహకులు జింకా చక్రధర్, రామ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నివసించే కవులు, రచయితలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. 'ఓటు మన విధి - మన అధికారం' అంశంగా పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ నెల 30వ తేదీ లోపు కవితలను పంపించాలని సూచించారు. ఎన్నికైన కవితలను మే ఐదో తేదీన వర్చువల్‌గా జరిగే సమావేశంలో స్వయంగా చదవాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 92464 71593, 984 80 35573 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బాలికను లైంగికంగా వేధించిన యువకుడిపై కేసు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేస్తూ, అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిపై హనుమాన్ జంక్షన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ పి.అర్జమ్మ కథనం మేరకు.. బాపులపాడు మండలం కొత్తపల్లికి చెందిన యువకుడు రామిశెట్టి బాలు అదే గ్రామానికి 17 బాలికను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. అంతేకాక పెళ్లి చేసుకోవాలని వెంటపడుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. భయపడిన బాలిక అతడి వ్యవహారాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. వారు హనుమాన్‌జంక్షన్ పోలీసులను ఆశ్రయించారు. బాలిక తల్లిదండ్రులను కూడా చంపుతానని రామిశెట్టి బాలు బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.అర్జమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గురుకుల పాఠశాలలో బాలికలే టాప్



ఆర్.అంకిత - 575



మేడేపల్లి జ్యోతి - 561



ఈమని శ్రీజ (570)



వీఎస్ఎల్ శ్రీవిద్య (591)

చల్లపల్లి: పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఆర్.అంకిత 575/600 మార్కులు సాధించి మండలం టాపర్‌గా నిలిచింది. చల్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ షహనాజ్ 566/600మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మండలంలోని పాగోలులో ఉన్న ఎన్‌టీఆర్ ట్రస్ట్ పాఠశాల ఎన్టీఆర్ హైస్కూల్ బాలిక కనుపర్తి భావజ్ఞ సాయి 597/600 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించింది. ఇదే పాఠశాలలో చదువుతున్న నల్లబోతుల దివ్యశ్రీ 583 మార్కులు, మహమ్మద్ సబీహా బేగం 582 మార్కులు సాధించారు. పురిటిగడ్డ జెడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థిని మేడేపల్లి జ్యోతి 561 మార్కులు సాధించింది. చల్లపల్లి గురుకుల బాలిక ఎం.సారిక 556 మార్కులు సాధించింది. మండలంలో మొత్తం 876 మంది పరీక్షలకు హాజరు కాగా 838 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ జీఎన్‌బీ గోపాల్, ఎంఈఓ-2 పి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంపీడీఓ ఎస్.నాగలక్ష్మి అభినందనలు తెలిపారు.

బంటుమిల్లి: మండల పరిధిలోని 10 జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బి.త్రిపురసుందరీదేవీ తెలిపారు. వీరిలో 406 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 330 మంది ఉత్తీర్ణులైనట్లు ఆమె తెలిపారు. వీరిలో చోరంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈమని శ్రీజ 600 మార్కులకుగాను 570, అర్తమూరు పాఠశాలకు చెందిన జి.వి ఘ్నేష్ 568 మార్కులు సాధించి మండల ఫస్ట్, సెకండ్ సాధించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. స్థానిక కొమ్మారెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన వియస్‌యల్ శ్రీవిద్య 591 మార్కులతో టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల డైరెక్టరు కె. కిషోర్ తెలిపారు. పాఠశాల నుంచి 149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే అందరు ఉత్తీర్ణులైనట్లు కిషోర్ తెలిపారు.



గిరిష్‌మంత్ మహి (581)



సాత్విక (572)



రాధాఅన్నాపూర్ణాదేవి (568)

పెడన: పెడన మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక గురుకుల పాఠశాలలో పది ఫలితాలు మెరుగుపడ్డాయి. 2023-24 విద్యా సంవత్సరంలో పది పరీక్షలు ఆయా పాఠశాలల నుంచి మొత్తం 447 మంది హాజరవ్వగా 374 మంది ఉత్తీర్ణులయ్యారు. 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీహెచ్ఎస్ తోటమూలలో వై.గిరిష్‌మంత్‌మహీ 581 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో టాపర్‌గా నిలిచింది. పెడన భట్టజ్ఞానకోటయ్య జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన కూర్మ సాత్విక 572 మార్కులతో ద్వితీయ స్థానంలోను, వార్త రాధా అన్నపూర్ణాదేవి 568 మార్కులతో తృతీయ స్థానాల్లో నిలిచారు. జెడ్పీహెచ్ఎస్ తోటమూల 85 శాతం, బీజీకేజెడ్పీహెచ్ఎస్ 73 శాతం, చెన్నూరు 94, నందిగామ 83, పెనుమల్లి 94, బల్లిపర్రు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 95, నందమూరు 91, చేవేంద్ర 86 శాతంతో పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.



జొన్నాల సాయి జాహ్నవి (583)



జి.ప్రవీణ్ (574)

కృత్తివెన్ను: మండల పరిధిలోని చినగొల్లపాలెం మెయిన్ స్కూలు నుంచి జొన్నాల సాయి జాహ్నవి 583 మార్కులు సాధించి మండలం ఫస్టుగా నిలిచింది. లక్ష్మీపురం పాఠశాలకు చెందిన జి.ప్రవీణ్ 574 మార్కులతో మండల సెకెండ్‌గా నిలిచినట్లు ఎంఈవో ప్రసాద్ తెలిపారు. వీరితో పాటు కొప్పాడ హిమగిరి 561, మల్లిపూడి రేణుక 551, కొక్కిలిగడ్డ అయ్యప్ప 528, మాజేటి గీతిక 520 సాధించినట్లు వివరించారు. గతేడాది ఉత్తీర్ణతా శాతం 51 శాతం కాగా ఈ ఏడాది 91 శాతం వచ్చిందని దీనికి అధ్యాపకుల కృషి, ప్రభుత్వ ప్రోత్సాహం అభినందనీయమన్నారు.

ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ రంగనాథ్, డాక్టర్ సహజ, నిశ్చల, నేతలు

ఘంటసాలపాలెం(ఘంటసాల): ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుబడి ఉందని డాక్టర్ తన్నీరు రంగనాథ్ అన్నారు. ఘంటసాల మండలం ఘంటసాలపాలెం గ్రామంలో వేమూరి గోపాలరావునగర్ (చినమాలపల్లి), పెదమాలపల్లి, చాట్రగడ్డవానిగూడెంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమార్తెలు సింహాద్రి నిశ్చల, డాక్టర్ సహజ, అల్లుడు డాక్టర్ తన్నీరు రంగనాథ్‌లు స్థానిక నేతలతో కలసి సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వ హయంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, సర్పంచ్ దోనె రజనీ, ఎంపీటీసీ కొల్లూరి విజయ, సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైఎస్సార్ సీపీ సేవాదళ్, ఎస్సీసెల్ మండల, రైతు విభాగం అధ్యక్షుడు దిరిశం పిచ్చేశ్వరరావు, కుంపటి శరత్ బాబు, మూల్పూరి వెంకయ్య, వైఎస్సార్ సీపీ నేతలు దోనె వెంకటేశ్వరరావు, యన్నం శ్రీనివాసరావు, మహేష్, కోటి, వార్డు సభ్యులు రాజశేఖర్, ఆకురాతి భాస్కరరావు, పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతన్న రాజ్యం కావాలంటే జగనన్న సీఎం కావాలి

ప్రజాదీవెన కార్యక్రమంలో ఉప్పాల రాము



రైతుకు కరపత్రం అందజేస్తున్న ఉప్పాల రాము

బంటుమిల్లి: రాష్ట్రంలో రైతన్న రాజ్యం కావాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రావాలని పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము)అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మణిమేశ్వరం గ్రామంలో సోమవారం ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలసి ఆయన గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని హారికరాములు అభ్యర్థించారు. జెడ్పీటీసీ ఎం.వెంకటరమణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు టి.శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ పి. బాబూరావు, వైస్ ఎంపీపీ ఓ.చిన్నారిబాబు, సర్పంచ్ బి.రమేష్, పీఏసీఎస్ చైర్మన్ జి.శేషగిరి, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మహేష్, నాయకులు ఆర్.కుటుంబరావు, ఆర్.వెంకటేశ్వరరావు పలు గ్రామాలకు చెందిన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా లేళ్లగూడెం దళితవాడలో ఉన్న డాక్టరు బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

చలివేంద్రం ప్రారంభం

ఘంటసాల: ఘంటసాల గోటకం సెంటర్‌లో వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త కొడాలి యేసురత్నం (పెద్దోడు) తమ్ముళ్లు కొడాలి సుబ్బారావు-కుమారి, బుజ్జిబాబుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావుతో కలసి డాక్టర్ తన్నీరు రంగనాథ్ సోమవారం రాత్రి ప్రారంభించారు. సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ మండల అధ్యక్షుడు దిరిశం పిచ్చేశ్వరరావు, కొడాలి బాబూరావు, కొడాలి కిషోర్, కొడాలి సురేష్ పాల్గొన్నారు.

పుట్టింది బందరులో.. పెరిగింది అవనిగడ్డలో..

- నేను స్థానికుడిని కాబట్టే ఇక్కడి నుంచి పోటీ
- విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తాం
- వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు
- డాక్టర్ చంద్రశేఖరరావు అభ్యర్థిత్వం జిల్లా ప్రజల అదృష్టం : పేర్ని నాని



మాట్లాడుతున్న చంద్రశేఖరరావు, చిత్రంలో పేర్ని నాని, రమేష్‌బాబు, కైలే, రాము

మచిలీపట్నంటౌన్: 'నేను స్థానికుడిని. బందరులో పుట్టాను. అవనిగడ్డలో పెరిగాను. ప్రజా సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చాను' అని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. కలెక్టరేట్‌లో ఆయన సోమవారం నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. క్యాన్సర్ వైద్యుడినైన తాను స్థానికుడిని కాబట్టే ప్రజాసేవకుడిగా పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా బడుగు, బలహీనవర్గాల వారికి, అగ్రవర్ణాల పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని క్షేత్రస్థాయి పర్యటనలో తనకు తెలిసిందన్నారు. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు పోటీ చేయడం జిల్లావాసుల అదృష్టమన్నారు. ఆయన 35 సంవత్సరాలుగా క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్‌గా వైద్యసేవలు అందించి ఎంతో మంది మన్ననలు పొందారన్నారు. క్యాన్సర్ స్పెషలిస్ట్‌గా విశేష అనుభవం కలిగిన ఆయన ప్రజాసేవకుడిగా ప్రజల్లోకి రావటం మంచి పరిణామమని అన్నారు. డాక్టర్ చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారంలో నిత్యం పదుల సంఖ్యలో పేషెంట్లు తమ ఆస్పత్రి ఫైల్స్‌తో వచ్చి వైద్యసహాయం కోరుతున్నారని తెలిపారు. ఆయన చేతనైన సాయం చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్యాన్సర్‌పై స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం పరుగులు తీయాలంటే ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో అవనిగడ్డ, పామర్రు, పెడన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు సింహాద్రి రమేష్‌బాబు, కైలే అనిల్‌కుమార్, ఉప్పాల రాము పాల్గొన్నారు.

రాంగ్‌రూట్‌లో వెళ్లి నామినేషన్ వేసిన వసంత



సిబ్బందిని తోచుకుంటూ అనుచరులతో బైకుపై వెళ్తున్న వసంత వెంకటకృష్ణప్రసాద్

జి.కొండూరు: తెలుగుదేశం మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకటకృష్ణప్రసాద్ రూట్ మ్యాప్‌కు భిన్నంగా రాంగ్‌రూట్‌లో వెళ్లి నామినేషన్ వేశారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఇటీవల నామినేషన్ దాఖలు చేశారు. దీంతో తానూ బల ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ వేయాలని వసంత కృష్ణప్రసాద్ భావించారు. పార్టీ శ్రేణులకు రకరకాల తాయిలాలు ప్రకటించి ఆహ్వానించారు. అయితే పార్టీ శ్రేణుల కన్నా వాహనాలే ర్యాలీలో అధికంగా ఉన్నాయి. వాహనాల రద్దీతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి మైలవరం పట్టణంలోకి కూడా ర్యాలీ చేరుకోని పరిస్థితి నెలకొంది. దీంతో రూట్ మ్యాప్‌లో లేని బైపాస్‌రోడ్డు మీదుగా వసంత బైకుపై వెళ్లి నామినేషన్ వేశారు. రూట్‌మ్యాప్‌లో బైపాస్‌పై వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో వారితో వాగ్వాదానికి దిగి తోచుకొని వెళ్లారు. పార్టీ విజయం కోసం కలిసి పనిచేస్తామంటూ వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో ఆదివారం చేయి కలిపిన దేవినేని ఉమామహేశ్వరరావు నామినేషన్ కార్యక్రమానికి హాజరవకుండా ర్యాలీ మధ్యలోనే వెళ్లిపోవడం గమనార్హం. వసంత వెంకటకృష్ణప్రసాద్ అభ్యర్థిత్వాన్ని దేవినేని ఉమా పరోక్షంగా తిరస్కరించినట్లు ఈ ఘటనతో తేటతెల్లమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

దాడులను మరింత ముమ్మరం చేయండి

సెబ్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న సెబ్ ఏఎస్పీ వెంకటేశ్వరరావు

కోనేరుసెంటర్(మచిలీపట్నం): ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మద్యం, సారా అక్రమ రవాణాపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ శాఖలు దాడులను మరింత ముమ్మరం చేయాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ జి.వెంకటేశ్వరరావు ఆదేశించారు. జిల్లాలోని సెబ్, ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో లిక్కర్, సారా యథేచ్ఛగా రవాణా జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించాలని సూచించారు. దాడుల్లో పట్టుబడిన వ్యక్తులపై అప్పటికప్పుడు కేసులు నమోదు చేసి, దొరికిన వాహనాలు, ఇతర సామగ్రిని సీజ్ చేయాలని ఆదేశించారు. సెబ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన దాడుల్లో 250 కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసులకు సంబంధించి 248 మందిని అరెస్ట్ చేశామన్నారు. 285 లీటర్ల సారా స్వాధీనం చేసుకోవటంతో పాటు 4,150 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశామని తెలిపారు. 582 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.8.40లక్షల విలువైన మద్యం, సారాను సీజ్ చేసి, 220 మందిని బైండోవర్ చేశామని వివరించారు. జిల్లాలో మద్యం, సారాకు సంబంధించి పెద్ద మొత్తంలో ఎక్కడైనా డంప్ చేస్తున్నట్లుగానీ, చేసినట్లుగానీ సమాచారం ఉంటే వెంటనే దాడులు చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.92,198 విలువైన అక్రమ మద్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఒక్కో వ్యక్తికి మూడు సీసాల చొప్పున విక్రయించే వారని, ఎన్నికల నేపథ్యంలో ఒకరికి ఒక బాటిల్ మాత్రమే ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికలు ముగిసే వరకు సెబ్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఈఎస్ జి.గంగాధర్‌రావు, ఏఈఎస్ జి.పాండురంగారావు, సీఐ అశోక్‌కుమార్, జి.సత్యనారాయణ, జె.శ్రీనివాస్‌బాలాజీ, ముత్యాలరావు, ఎక్సైజ్ సీఐ బి.ఎస్.వి.లక్ష్మి, గుడివాడ డిపో ఐఎంఎల్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత మహిళామండలి సభ్యులకు ఆత్మీయ సత్కారం



సత్కారం అందుకున్న భారత మహిళామండలి కార్యవర్గ సభ్యులు

విజయవాడ కల్చరల్: తెలుగు కళావాహిని, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, శ్రీ కళాభారతి, కామ్రేడ్ జీఆర్‌కే పోలవరపు కోటేశ్వరరావు సాహితీ సమితి ఆధ్వర్యంలో భారత మహిళా మండలి విజయవాడ శాఖ నూతన కార్యవర్గ సభ్యుల ఆత్మీయ సత్కారం, సినీ సంగీత విభావరి కార్యక్రమం సోమవారం జరిగాయి. గాంధీనగర్‌లోని కొత్తా పూర్ణానందం కళావేదిక ఇందుకు వేదికైంది. ముఖ్య అతిథిగా హాజరైన పారిశ్రామికవేత్త చెట్టపల్లి మారుతీప్రసన్న మాట్లాడుతూ.. మహిళా విజయాన్ని స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వాహకుడు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. భారత మహిళామండలి విజయవాడ శాఖ కార్యవర్గ అధ్యక్షురాలు రుత్తుల శ్రీలక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు తాడువాయి శశిరేఖ, కార్యదర్శి వడ్డాది కామేశ్వరి, కోశాధికారి కె.సచిదేవి, సహాయ కార్యదర్శి ఆర్.ఉషామాధవి, కమిటీ సభ్యులు బి.వి.ఎల్.కుమారి, పి.దివ్యవాణి, పూర్వ అధ్యక్షురాలు వి.ఉమాదేవి, సలహా కమిటీ సభ్యులు ఎ.రత్నలక్ష్మి, టి.సాయిలక్ష్మిని సత్కరించారు. సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు బోడి ఆంజనేయరాజు, బి.వి.వీరభద్రరావు, పరచూరి విజయలక్ష్మి, జ్ఞాన కిషోర్ పాల్గొన్నారు. గాయనీ గాయకులు పలు గీతాలను ఆలపించారు.

మరోసారి సీఎంగా జగనన్ననే గెలిపించాలి

గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరామకృష్ణ



శివరామకృష్ణను సత్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

మోపిదేవి: కార్తికేయుని ఆశీస్సులు, దీవెనలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎళ్లవేళలా ఉండాలని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శివరామకృష్ణ కోరారు. ఆయన మరో సారి ముఖ్యమంత్రిగా గెలవాలని ఆకాంక్షించారు. మోపిదేవిలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆయన సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. అనంతరం గౌడ సంఘం నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ అండగా నిలిచిన జగనన్నకు బీసీలంతా ముఖ్యంగా గౌడ సంఘం పూర్తి మద్దతు పలకాలని కోరారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే పేదల బతుకులు మరింతగా మారతాయన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబును, మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర డైరెక్టర్ మదన్‌గౌడ్, చెన్ను రంగారావు, కోడూరు మండల పార్టీ కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మోపిదేవి మండల బీసీ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, కొండేటి వాసు, ఉప్పాల కోటేశ్వరరావు, కేసగాని రాంబాబు, పెద్ద ఎత్తున గౌడసంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శివరామకృష్ణకు భారీ గజమాల వేసి స్వాగతం పలికారు.

బైక్‌ను ఢీకొన్న స్కూల్ బస్సు



ఘటనాస్థలంలో ఆదిలక్ష్మి మృతదేహం, పక్కన రక్తమోడుతున్న సురేష్



గాయపడి, చికిత్స పొందుతున్న లాస్య

- ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు
- చనిపోయిన వ్యక్తిని చూసేందుకు వెళ్తుండగా ప్రమాదం

పెనుగంచిప్రోలు: ద్విచక్ర వాహనాన్ని ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన వనపర్తి సురేష్, అంజమ్మ దంపతులు. వత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో నివసించే తన మామ మృతి చెందాడని తెలియడంతో సురేష్ సోమవారం ఉదయం భార్యతో పాటు తల్లి ఆదిలక్ష్మి, ఐదేళ్ల కుమార్తె లాస్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఆ గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో నవాబుపేట గ్రామంలో శివాలయం పక్క నుంచి రహదారిపైకి వస్తున్న శ్రీ చైతన్య స్కూల్ బస్సు ఎదురుగా వస్తున్న వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్నవారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. తలకు తీవ్ర గాయమైన ఆదిలక్ష్మి(65) ఘటనా స్థలంలోనే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన సురేష్, అంజమ్మ, లాస్యను 108 వాహనంలో తొలుత నందిగామ ప్రభుత్వాస్పత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సురేష్(40) మృతి చెందాడు. అంజమ్మ, లాస్య చికిత్స పొందుతున్నారు. లాస్య పరిస్థితి విషమంగా ఉంది. సురేష్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.రాంబాబు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు



బందారు దుర్గారావుతో పాటు పలువురికి పార్టీ జెండా కప్పి ఆహ్వానించిన ఉప్పాల రమేష్(రాము)

పెడన: గూడూరు మండలానికి చెందిన టీడీపీ నాయకుడు, మల్లవోలు-2 ఎంపీటీసీ మాజీ సభ్యుడు బందారు దుర్గారావుతో పాటు యువత పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరారు. పెడనలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) సోమవారం టీడీపీ నుంచి వచ్చిన దుర్గారావుతో పాటు యువతకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ పాలన చాలా బాగుందని, ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందని గుర్తించి వైఎస్సార్ సీపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, బూరగడ్డ శ్రీకుమార్, మండల కన్వీనర్ పర్వం పెదబాబు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు, మోటేపల్లి రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సత్తా

- ఉత్తమ ఫలితాలు సాధించిన జెడ్పీ స్కూళ్ల విద్యార్థులు


కోసూరు శ్రియ (571)


వాకా పల్లవి (556)


అమ్ముల సుమ (555)

నాగాయలంక: మండలంలోని అయిదు ప్రభుత్వ, రెండు ప్రైవేటు పాఠశాలల్లో పది పరీక్షలు రాసిన 322 మందిలో 301 మంది ఉత్తీర్ణతతో 93 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో అన్నపరెడ్డి రామారావు సోమవారం ప్రకటించారు. వీరిలో అత్యధికులు ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో పరీక్షకు హాజరైన 98 మందిలో 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 91 శాతం ఫలితాలు సాధించగా 571 మార్కులతో కోసూరు శ్రియ (నంగేగడ్డ) ప్రభుత్వ పాఠశాలల్లో మండల ప్రథమ స్థానం దక్కించుకుంది. ఇదే పాఠశాలలో 556 మార్కులతో వాకా పల్లవి(నంగేగడ్డ), 555 మార్కులతో అమ్ముల సుమ (నంగేగడ్డ), 554 మా ర్కులతో కమ్మిలి బాలభాగ్య(నాగాయలంక), వాడపల్లి మహేశ్వరి(తిప్పాలెం)అగ్రస్థానంలో నిలి చారు. మరో 22మంది 500పైబడి మార్కులు సాధించారని పాఠశాల హెచ్‌ఎం వనమా తెలిపారు. తలగడదీవి హైస్కూలులో విద్యార్థులు 65కి 62 మంది ఉత్తీర్ణతతో 95 శాతం, భావదేవరపల్లి జెడ్పీ హైస్కూలులో 34కి 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 88 శాతం, ఏటిమొగలో 14కు 14 మంది ఉత్తీర్ణతతో 100 శాతం, ఎదురుమొండిలో 18కి 13 మంది ఉత్తీర్ణతతో 72 శాతం ఫలితాలు పొందారు.

చల్లపల్లి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఆర్.అంకిత 575/600 మార్కులు సాధించి మండలం టాపర్‌గా నిలిచింది. చల్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ షహనాజ్ 566/600మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇదే పాఠశాలలో చదువుతున్న నల్లబోతుల దివ్యశ్రీ 583 మార్కులు, మహమ్మద్ సబీహా బేగం 582 మార్కులు సాధించారు. పురిటిగడ్డ జెడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థిని మేడేపల్లి జ్యోతి 561 మార్కులు సాధించింది. చల్లపల్లి గురుకుల బాలిక ఎం.సారిక 556 మార్కులు సాధించింది. మండలంలో మొత్తం 876 మంది పరీక్షలకు హాజరు కాగా 838 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ జీఎస్‌బీ గోపాల్, ఎంఈఓ-2 పి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంపీడీఓ ఎస్.నాగలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.


నిత్యశ్రీ (577)


లావణ్య (571)


పావని (566)

మోపిదేవి: 'పది' పరీక్షలకు పెదకళ్లేపల్లి సంస్కృతోన్నత పాఠశాలలో 17 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 16 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో అరజా నిత్యశ్రీ 577 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానం పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య తెలిపారు. మోపిదేవి జెడ్పీ పాఠశాల నుంచి 90 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 82 మంది ఉత్తీర్ణత సాధించి, పాఠశాలలో అత్యధికంగా వెన్నంరెడ్డి లావణ్య 571 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం జయంతి వివరించారు. స్థానిక గురుకుల పాఠశాలలో 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 56 మంది ఉత్తీర్ణత సాధించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.వీర రవి తెలిపారు. అత్యధికంగా ఎస్.శ్యామ్ కృష్ణ 552 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాల నుంచి 29 మంది విద్యార్థులు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, అత్యధికంగా కె.జాషువా 530 మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం సాగర్ తెలిపారు. పెద్దకళ్లేపల్లి జెడ్పీ పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 27 మంది ఉత్తీర్ణత సాధించి, అత్యధికంగా ఇంటి తేజస్విని 563 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం తెలిపారు. కె.కొత్తపాలెం జెడ్పీ పాఠశాలలో 20 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, పాఠశాలలో అత్యధికంగా మత్తి పావని 566 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. కాగా మోపిదేవి శ్రీ భాషిత టాలెంట్ స్కూల్ నుంచి 13 మంది విద్యార్థులు హాజరు కాగా 13 మంది ఉత్తీర్ణత సాధించినట్లు అత్యధికంగా కె.రాము 561 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ రామకృష్ణ వివరించారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యాకమిటీ చైర్మన్లు అభినందించారు.

ఘంటసాల మండలంలో..


కేతన జ్యోత్స్న (568)


జీవీఎన్ త్రివేణి (554)


ఎంజేఆర్ కోటేశ్వర్ (543)

ఘంటసాల: ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఘంటసాల మండలంలో బాలికలు ప్రతిభ చూపారు. ఘంటసాల జెడ్పీ హైస్కూల్లో 70 మంది విద్యార్థులకు గాను 60 మంది ఉత్తీర్ణత సాధించగా హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కేతన జ్యోత్స్న 568 మార్కులతో హైస్కూల్లో, ఘంటసాల మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 49 మంది ఉత్తీర్ణత సాధించగా 554 మార్కులతో గురుగురి వెంకట నాగ త్రివేణి ప్రథమ స్థానంలో నిలిచింది. గోగినేనిపాలెం జెడ్పీ హైస్కూల్లో 38 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 35 మంది ఉత్తీర్ణులయ్యారు. మురాల జస్వంత్ రామ కోటేశ్వర్ 543 మార్కులతో హైస్కూల్లో ప్రథమ స్థానం సాధించారు. కొడాలి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 22 మంది పరీక్షలకు హాజరుకాగా 20 మంది ఉత్తీర్ణత సాధించగా పడమట లహరి 519 మార్కులతో స్కూల్ మొదటిస్థానంలో నిలిచింది. మల్లంపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 12 మంది పరీక్షలకు హాజరు కాగా, 11 మంది ఉత్తీర్ణత సాధించగా ఆవుల భవ్య నాగలక్ష్మి 507 మార్కులతో హైస్కూల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. మల్లాయి చిట్టూరు జెడ్పీ హైస్కూల్లో ఎనిమిది మంది పరీక్షలకు హాజరు కాగా, నలుగురు ఉత్తీర్ణత సాధించగా దాసరి శాంతన్ 498 మార్కులతో ప్రథమస్థానం పొందాడు. లంకపల్లి జెడ్పీ హైస్కూల్లో 25 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 20 మంది ఉత్తీర్ణత సాధించగా 538 మార్కులతో కొడాలి చరణ్ తేజ్ ప్రథమ స్థానంలో నిలిచాడు. మండల స్థాయి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 568 మార్కులతో ఘంటసాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కేతన జ్యోత్స్న మొదటి స్థానం, శ్రీకాకుళం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని గురుగురి వెంకట నాగ త్రివేణి 554 మార్కులతో ద్వితీయ స్థానం, గోగినేనిపాలెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన మురాల జస్వంత్ రామ కోటేశ్వర్ 543 మార్కులతో మండలస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈవోలు 1, 2లు ఎస్.శివశంకరరావు, ఎండీ మోమిన్‌లు, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, ప్రజా ప్రతినిధులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

గూడూరు మండలంలో..


కొల్లిపర నాగ రమ్య జయశ్రీని అభినందిస్తున్న ఎంఈఓ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం కె.అరుణలు


కుర్మా సాయి అభిరామ్ (572)


ఎ.దివ్యసాయి షాలిని (558)

గూడూరు: జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. మల్లవోలు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కొల్లిపర నాగ రమ్య జయశ్రీ 575 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. అదే పాఠశాలకు చెందిన కుర్మా సాయి అభిరామ్ 572 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలువగా, గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.దివ్యసాయి షాలిని 558 మార్కులతో మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది.

90 శాతం ఉత్తీర్ణత..

ఈ ఏడాది 391 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 352 మంది ఉత్తీర్ణులై 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాయవరం, ముక్కొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

బందరు టెన్త్ ఫలితాల్లో 90.20 శాతం ఉత్తీర్ణత


జె లీలా వైష్ణవి (576)


శిరివెళ్ల మేఘన (573)


దేవనబోయిన షరిష్మా రత్నమణి (570)


వాలిశెట్టి బాలనాగ లక్ష్మి (570)

మచిలీపట్నం టౌన్: మచిలీపట్నం నియోజకవర్గంలోని పలు పాఠశాలల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి ఉత్తీర్ణత సాధించారు. నియోజకవర్గంలోని 26 ప్రభుత్వ, 30 ప్రైవేటు పాఠశాలల్లో 2,704 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 2,440 మంది ఉత్తీర్ణులై 90.20 శాతం సాధించారు. గుండుపాలెం, తుమ్మల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నూరు శాతం ఫలితాలు సాధించాయి. ఏడు మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో 709 మంది విదార్థులు పరీక్షకు హాజరుకాగా 620 మంది ఉత్తీర్ణులై 87.40 శాతం సాధించారు. రాంజీ, లేడీయాంప్టిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 130 మందికి 106 మంది ఉత్తీర్ణులై 81.50 శాతం, నాలుగు ఎయిడెడ్ పాఠశాలల్లో 116 మందికి 92 మంది ఉత్తీర్ణులై 79.30 శాతం సాధించారు. మూడు రెసిడెన్షియల్ పాఠశాలల్లో 115 మందికి 107 మంది ఉత్తీర్ణులై 93.03 శాతం సాధించారు. 30 ప్రైవేటు పాఠశాలల్లో 1,525 మంది పరీక్షకు హాజరుకాగా 1340 మంది ఉత్తీర్ణులై 87.86 శాతం సాధించారు. ఏడు మున్సిపల్ పాఠశాలల్లో 94 శాతం ఫలితాలతో కాలేఖాన్‌పేట జీవీఎస్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రథమ, 93 శాతంతో బందరుకోట హైస్కూల్ ద్వితీయస్థానాన్ని కైవశం చేసుకున్నాయి.

ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు..

టెన్త్ ఫలితాల్లో చిన్నాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జెలీలా వైష్ణవి 576 మార్కులు, తపసిపూడి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన శిరివెళ్ల మేఘన 573 మర్కులు, చిలకలపూడి పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన దేవనబోయిన షరిష్మా రత్నమణి, వాలిశెట్టి బాలనాగలక్ష్మి 570 మార్కులు సాధించి నియోజకవర్గంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ దుర్గాప్రసాద్, నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు అభినందించారు.


ఉజ్వల (586)


అఖిల్ (584)


శివరామకృష్ణప్రసాద్ (587)

కోడూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా మార్కులు సాధించారు. స్వతంత్రపురం జెడ్పీ పాఠశాలకు చెందిన వై.ఉజ్వల 600 గాను 586 మార్కులు, ఏ.అఖిల్ 584 మార్కులు సాధించి సత్తాచాటారు. స్థానిక లక్ష్యా ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన కోడూరు శివరామకృష్ణ ప్రసాద్ 587 మార్కులు సాధించి మండలం ఫస్ట్‌గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన రాజేశ్వరీ 583 మార్కులు సాధించింది. సాలెంపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన చిలకలపూడి రాజేశ్వరీ 578 మార్కులు, లింగారెడ్డిపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన జనార్ధన్ 554 మార్కులు, వి.కొత్తపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన బేబినాగశ్రీ 470 మార్కులు, బడేవారిపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన అర్చన 464 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానాల్లో నిలిచారు. మండలంలోని ఐదు జెడ్పీ పాఠశాలల నుంచి 204 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 171 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ టి.వి.ఎం.రామదాసు తెలిపారు. ఐదు ప్రయివేటు పాఠశాలల నుంచి 143 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 139 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 33 మంది, ప్రయివేటు పాఠశాలల నుంచి నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఎంఈఓ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

క్లుప్తంగా

అన్నసమారాధన

మోపిదేవి: స్థానిక గొడపాలెం రామాలయం వద్ద శ్రీ రామ నవమి సందర్భంగా సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. అనివార్య కారణాల వల్ల నాడు వాయిదా పడిన అన్నసమారాధన కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. అంతకుముందు ఉదయం శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు, నైవేధ్యాలు సమర్పించినట్లు వివరించారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలిన నేతలు



అవనిగడ్డ: మచిలీపట్నం పార్లమెంటరీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు నామినేషన్ కార్యక్రమానికి దివిసీమ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఆయన స్వగృహం నుంచి సోమవారం ఉదయం 7.30 గంటలకు ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, యువనేతలు సింహాద్రి వికాస్, సింహాద్రి రామ్‌చరణ్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావుతో పాటు ఆరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ మండల కన్వీనర్లు, నాయకులు నామినేషన్‌కు తరలి వెళ్లారు. ఆరు మండలాల నుంచి పైగా కార్లు, టాటా మేజిక్ వాహనాల్లో మచిలీపట్నంకు వెళ్లారు.

ఎస్సీల ప్రగతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

పాగోలు(చల్లపల్లి): ఎస్సీల ప్రగతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం రాత్రి పాగోలు ఎస్సీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశేష కృషి చేశారన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబులను గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు, సుధీర్, కృష్ణారావు, పరంజ్యోతి, శేషయ్య పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

కోడూరు: రహదారి మార్జిన్‌లో ఏవిధమైన అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డును పంచాయతీ అధికారులు తొలగించారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో కోడూరు ప్రధాన రహదారిని అనుకొని ఓ కూరగాయాల వ్యాపారి పటిష్టంగా షెడ్ నిర్మాణానికి పూనుకున్నాడు. ఈ విషయమై సోషల్ మీడియాలో పలు విమర్శలు రావడంతో పంచాయతీ అధికారులు స్పందించారు. సర్పంచి వెన్నా షైనీ, ఈఓ యలవర్తి సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి షెడ్ నిర్మాణాన్ని నిలుపదల చేశారు. షెడ్ నిర్మాణానికి వేసిన స్తంభాలను తొలగించారు.

పెండింగ్ జీతాలను ఇవ్వాలి

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన మార్చి నెల జీతాన్ని వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు సోమవారం కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ కార్మికులకు మార్చి నెల జీతంతో పాటు సంక్రాంతి పండుగ భోనస్ రూ.1000, మరణించిన 15 మంది కార్మికులకు ఎక్స్‌గ్రేషియో వెంటనే చెల్లించాలని కోరారు. కార్యాలయం ముందు కార్మికులు కొద్ది సేపు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకులు బూర సుబ్రహ్మణ్యం, సీహెచ్ జయరావు, ఏఐటీయూసీ నాయకులు మోదుమూడి రామారావు, వై ఈశ్వరరావు, సభ్యులు వై.విజయ, కోటేశ్వరరావు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థిగా బుద్ధప్రసాద్ నామినేషన్

అవనిగడ్డ: జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన స్వగృహం నుంచి ర్యాలీగా బయలు దేరి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బాల సుబ్రహ్మణ్యంకు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. జనసేన ఎంపీ అభ్యర్థి వి.బాలశౌరి, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఉన్నారు.

పెడనలో ఏడు నామినేషన్లు

పెడన: పెడన నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసే అభ్యర్థుల నా మినేషన్ల సంఖ్య సోమవారం ఒక్క రోజునే ఆరు దాఖలయ్యాయి. రామానుజ వత్తర్లపల్లి గ్రామానికి చెందిన రాజులపాటి జమదగ్ని తన అనుచరగణంతో ఎండ్లబండ్లపై పెడనకు చేరుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఈఆర్‌వో పి.వెంకటరమణకు అందజేశారు. మరో స్వతంత్ర అభ్యర్థి బంటుమిల్లి గ్రామానికి చెందిన వ్యక్తి సేనాపతి గోపీ నామినేషన్ వేశారు. ఈడే కాశీ విశ్వేశ్వరరావు బహుజన్ సమాజ్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున పెదకరగ్రహారానికి చెందిన శౌంరి నాగరాజు నామినేషన్ వేశారు. టీడీపీ నుంచి కాగిత కృష్ణప్రసాద్, కాగిత శిరీషలు వేర్వేరుగా నామినేషన్లు సమర్పించారు. ఇప్పటి వరకు ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఈఆర్వో తెలిపారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం


23వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ


కోడూరు మండలం నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)లను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు నగరంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు డివిజన్లలో కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ నెల 23వ తేదీ మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలని ప్రజలను కోరారు. ఉదయం 9 గంటలకు కోనేరుసెంటర్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని, ఈ ర్యాలీకి హాజరుకావాలని ఆహ్వానం పలికారు. నగరంలోని 22వ డివిజన్‌లో కార్పొరేటర్లు ఏకశిరి వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు వై.చైతన్య, భాస్కరరావు, సత్యం తదితరులు పర్యటించారు. 23వ డివిజన్‌లో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, 20వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుమలశెట్టి వరప్రసాద్, 36వ డివిజన్‌లో కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, 24వ డివిజన్‌లో కార్పొరేటర్ చిత్తజల్లు ప్రసన్న, నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కోడూరు: వైఎస్సార్ సీపీ బందరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింహాద్రి చంద్రశేఖరరావు నామినేషన్ కార్యక్రమానికి ఆ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. కోడూరు నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో బందరు తరలివెళ్లారు. పార్టీ జెండాలు చేతపట్టుకొని జై జగన్ నినాదాలతో యువత హోరెత్తించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యన్నారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయణరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు.

టీడీపీ శ్రేణులు.. నిబంధనలకు తిలోదకాలు


ఆర్వో కార్యాలయం వద్ద అభ్యర్థితో పాటు నలుగురు కంటే అధికంగా ఉన్న టీడీపీ శ్రేణులు

పెడన: టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ నామినేషన్ దాఖలు సమయంలో నిబంధనలకు తిలోదకాలిచ్చారు. వంద మీటర్ల నుంచి ఆర్వో కార్యాలయానికి వెళ్లాలంటే పోలీస్ బందోబస్తు పటిష్టం చేశారు. వంద మీటర్ల నుంచి అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే ఆర్వో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేయడానికి అనుమతులు ఉన్నాయి. కానీ టీడీపీ అభ్యర్థి నామినేషన్ వేయడానికి పోలీసులు అభ్యర్థితో పాటు నలుగురిని అనుమతించారు. ఎటు పక్క నుంచి ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారో తెలియదు కాని కార్యాలయం వద్ద అభ్యర్థి కాకుండా పది మంది వరకు చేరుకున్నారు. అదే సమయంలో అభ్యర్థి భార్య కూడా నామినేషన్ వేసేందుకు రావడంతో టీడీపీ వారే 15 మంది వరకు ఉన్నారేమిటని ఉద్యోగులు గుసగుసలు పెట్టారు. పోలీసులే పట్టించుకోనప్పుడు మనకెందుకు అని ఆర్వో కార్యాలయ సిబ్బంది మిన్నకుండిపోయారు. టీడీపీ పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ ర్యాలీలో తెలుగు తమ్ముళ్లు కొందరు మద్యం దుకాణాల వైపు పరుగులు తీశారు.

15 ఎకరాల వరిగడ్డి దగ్ధం

తోట్లవల్లూరు: భద్రిరాజుపాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో 15 ఎకరాల వరిగడ్డి అగ్నికి ఆహుతైంది. స్థానిక పోతురాజు గుడి సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పలువురు రైతులు వరిగడ్డి పెట్టుకున్నారు. వరిగడ్డి వాములకు సోమవారం మధ్యాహ్నం అనూహ్యంగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో కె.ప్రసాద్, పొనమాల వీరాంజనేయులు, పొనమాల శ్రీనివాసరావు, వీరంకి కోటేశ్వరరావుకు చెందిన 15 ఎకరాల వరిగడ్డి కాలిబూడిదైంది. మండేపూడి రామిరెడ్డికి చెందిన 20 పుట్లు పసుపు విత్తనానికి కూడా మంటలు వ్యాపించటంతో విత్తనం పాడైపోయింది. ఉయ్యూరు ఫైర్ అధికారి రవితేజ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. రూ.రెండున్నర లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలియజేశారు.

పారదర్శకపాలన అందించిన సీఎం జగన్


మహిళలతో మాట్లాడుతున్న పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలులు చేస్తూ పారదర్శక పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం నియోజకవర్గ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 42వ డివిజన్ బలరామునిపేట ప్రాంతంలో సోమవారం రాత్రి గడప గడపకు సంక్షేమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం 58 నెలల్లో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, తనకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. డివిజన్ కార్పొరేటర్ చీలి రుచిత, మార్కెట్ యార్డు చైర్మన్ గాడెల్లి డేవిడ్‌శామ్యూల్, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జ్ చీలి చక్రపాణి, మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు తదితరులు ఉన్నారు.

సుబ్బారాయుడి ఆశీస్సులు అందుకున్న అభ్యర్థులు


నామినేషన్ వేసేందుకు బయల్దేరిన డాక్టర్ చంద్రశేఖరరావు, రమేష్‌బాబుకు స్వాగతం పలుకుతున్న మండల నాయకులు

మోపిదేవి: వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, స్థానిక శాసన సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు సోమవారం మోపిదేవిలో శ్రీ సుబ్బారాయుడి ఆశీస్సులు అందుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వీరు శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివార్లను దర్శించుకుని మచిలీపట్నంలో నామినేషన్ వేయడానికి భారీ ఊరేగింపుగా బయలు దేరారు. డప్పుకళాకారుల విన్యాసం, బాణా సంచా సందడితో పార్టీ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం నడుమ వందలాది కార్లు, ద్విచక్రవాహనాలు, వ్యాన్‌లలో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. వైఎస్సార్ సీపీ జెండాలు, బ్యానర్లతో మోపిదేవి ప్రధాన వీధులన్నీ రెపరెపలాడాయి. యువకులు కేరింతల మధ్య ర్యాలీ నడిచింది. దారిపొడవునా ఎమ్మెల్యే రమేష్‌బాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావులు ప్రజలకు నమస్కరిస్తూ, చేతులు ఊపుతూ అందరినీ పలుకరిస్తూ ముందుకు సాగారు. ర్యాలీతో కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని, జోష్‌ను నింపారు.

శ్రీసత్యసాయి సేవాసంస్థ సేవలు అభినందనీయం


చలివేంద్రం ప్రారంభించి మాట్లాడుతున్న కమిషనర్ బాపిరాజు

మచిలీపట్నంటౌన్: శ్రీ సత్యసాయి సేవా సంస్థ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నగర కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ బాపిరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. వారంలో మూడు రోజులు మజ్జిగ, మిగిలిన రోజుల్లో తాగునీరు అందిస్తున్నారన్నారు. ఈ చలివేంద్రం నగరానికి వివిధ పనులపై వచ్చే బాటసారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సత్యసేవా సంస్థ ప్రతినిధులు కొమరగిరి చంద్రశేఖర్, పోతుకూచి ఆంజనేయకుమార్, బరోడా బ్యాంక్ మేనేజర్ కళ్యాణి, బి నరేంద్ర, తుర్ల పాటి సాయికృష్ణ చైతన్య, వై సాయిబాబు, కొట్టే నా గమణి, ఎం.కొండలరావు పాల్గొన్నారు.